# 4th India-New Zealand Foreign Ministry Consultations

June 23, 2022

## 4వ భారత్-న్యూజిలాండ్ విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు

జూన్ 23, 2022

1. భారత్ మరియు న్యూజిలాండ్ మధ్య 4వ విడత విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు 2022 జూన్ 23న న్యూఢిల్లీలో జరిగాయి. భారతీయ ప్రతినిధి బృందానికి సెక్రటరీ (తూర్పు) శ్రీ సౌరభ్ కుమార్ సారథ్యం వహించగా, న్యూజిలాండ్ ప్రతినిధి బృందానికి విదేశీ వ్యవహారాలు మరియు వాణిజ్య మంత్రిత్వ శాఖ (అమెరికా మరియు ఆసియా గ్రూప్) డిప్యూటీ సెక్రటరీ శ్రీ మార్క్ సింక్లెయిర్ నేతృత్వం వహించారు.

2. వాణిజ్యం మరియు పెట్టుబడులు, రక్షణ మరియు భద్రత, ప్రజా సంబంధాలు, ఉగ్రవాద నిరోధం, సైబర్ భద్రత, ఇంకా నిరాయుధీకరణతో సహా ప్రస్తుతం నెలకొన్న సుహృద్భావ ఇంకా స్నేహపూర్వక ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షిస్తూ, సహకారాన్ని పెంపొందించుకోవడానికి అలాగే వివిధ రంగాల్లో సంబంధాలను విస్తృతం చేసుకోవడానికి ఇరు పక్షాలు సంసిద్ధతను వ్యక్తం చేశాయి.

3. పరస్పర ఆసక్తి గల సమకాలీన ప్రాంతీయ మరియు ప్రపంచ అంశాలపై తమ అభిప్రాయాలను పంచుకోవడానికి కూడా ఈ విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు ఒక అవకాశాన్ని అందించాయి. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో మరింత సన్నిహిత సహకారానికి సంబంధించిన ఆవశ్యకతను హైలైట్ చేస్తూ, ఈ ప్రాంతంలో స్వేచ్ఛాయుత, బహిరంగ, సమ్మిళిత, ఇంకా సుస్థిరత యొక్క ప్రాముఖ్యతను ఇరు పక్షాలూ పునరుద్ఘాటించాయి. ప్రాంతీయ మరియు బహుళపక్ష వేదికల్లో సమన్వయాన్ని బలోపేతం చేసుకోవడానికి గల మార్గాలపై కూడా చర్చలు జరిగాయి.

**న్యూఢిల్లీ**

**జూన్ 23, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.